**ముఖ్యమంత్రి కార్యాలయము**

**తెలంగాణ ప్రభుత్వం**

**పత్రికా ప్రకటన** **తేది: 07-01-2016**

జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ ముఫ్తీ మహ్మద్ సయీద్ మరణం పట్ల ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి నేటి దాకా రాజకీయంగా ఎంతో అండగా నిలిచిన ముఫ్తీ మహ్మద్ లేని లోటు వ్యక్తిగతంగా పూడ్చలేనిదని సిఎం అన్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ డిమాండ్ కు దేశ వ్యాప్తంగా మద్దతు కూడగడుతున్న సమయంలో ముఫ్తీ మహ్మద్ సయీద్ చాలా పట్టుదలతో సమర్థించారని సిఎం అన్నారు. హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ ఉద్యమ సమావేశానికి ఆయన కూతురు మహబూబా ముఫ్తీని పంపిన విషయాన్ని కూడా సిఎం గుర్తు చేశారు. ముఫ్తీ మహ్మద్ అంత్యక్రియలకు వ్యక్తిగతంగా హాజరు కాలేకపోతున్నందున, తెలంగాణ రాష్ట్రం తరపున అధికారికంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ మహమూద్ అలీ నాయకత్వంలో బృందాన్ని పంపాలని సిఎం నిర్ణయించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**